




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 280 ది. 16-01-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-


## హైకోర్టు జడ్జిలుగా ఆరుగురి పేర్లు సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

**న్యూ ఢిల్లీ** : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావుబీ ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో చట్టబద్ధమైన పాలన - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

■ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బీ-ఆర్ఎస్ఎస్‌గా మారిందని ఎద్దేవా ■ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒకే వైఖరితో ఉన్నాయని విమర్శ ■ సొంత పార్టీ కార్యాలయ నిర్మాణానికి కాంగ్రెస్‌కు ఇన్నాళ్ల పట్టిందన్న సీఎం

**హైదరాబాద్:జనవరి15(వార్తా ప్రభ)** తెలంగాణలో చట్టబద్ధమైన పాలన సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయం 'ఇందిరా భవన్' ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవం కోసం ఢిల్లీకి వచ్చిన రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బీ-ఆర్ఎస్ఎస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ వైఖరి ఒకేరకంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కూడా ఆరెస్సెస్ అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్‌పై బీజేపీ ఏ ఆరోపణలు చేస్తే తెలంగాణలో కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ అవే ఆరోపణలు చేస్తోందన్నారు. బీఆర్ఎస్ నుంచి నేర్చుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి ఎంతమాత్రమూ లేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ పార్టీ బీజేపీ, ఎన్నో ప్రాంతీయ పార్టీలు అతి తక్కువ కాలంలోనే ఢిల్లీలో సొంత కార్యాలయాలు నిర్మించుకున్నాయని, కానీ 140 ఏళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి సొంత కార్యాలయం నిర్మించుకోవడానికి ఇన్నేళ్లు పట్టిందన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా పని చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. బీజేపీ, ఇతర ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు, కాంగ్రెస్ పార్టీ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో గుర్తించాలన్నారు.



# సుప్రీంకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు.. పిటిషన్ కొట్టివేత



**హైదరాబాద్:జనవరి15(వార్తా ప్రభ)** మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లె ధర్మాసనం విచారణ జరిపింది. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని, ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

**కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు** ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

# కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతల కీలక సమావేశం

**న్యూఢిల్లీ** : సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్యనేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు.

**ఫిబ్రవరిలో రాహుల్‌గాంధీ సభ** ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు" ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు.



# గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం కన్హా శాంతి వనం

■ లక్ష మంది ఏక కాలంలో ధ్యానం చేసే ప్రకృతి ఒడి కేంద్రం ■ కన్హా శాంతి వనాన్ని సందర్శించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి

**హైదరాబాద్:జనవరి15(వార్తా ప్రభ)** కన్హా శాంతి వనం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రం అని, మానసిక ప్రశాంతతకు నిలయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ శివారులోని కన్హా శాంతి వనాన్ని చిన్నారెడ్డి సందర్శించారు. వేయి ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కన్హా శాంతి వనాన్ని కలియ తిరిగి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ శాంతి వనంలో ఏక కాలంలో ఒక లక్ష మంది ధ్యానం చేసుకునే మందిరాలు నిర్మించడం, విద్యా, వైద్యం వంటి సౌకర్యాలు ఉండటం చూసి చిన్నారెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. దైనందిన జీవితంలో మనిషి వివిధ అంశాలపై ఒత్తిడికి గురవుతున్నారని, ఇలాంటి సమయంలో కన్హా శాంతి వనంలో సాంత్వన లభిస్తుంది అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ధ్యానం, యోగా.. లను భారత దేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరాలు అని చిన్నారెడ్డి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు, దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజలు కన్హా శాంతి వనంలో సాంత్వన పొందుతున్నారని, వారికి వేదికను అందించిన రామచంద్ర మిషన్ సంస్థ చైర్మన్ కమలేష్ డీ పటేల్ కు చిన్నారెడ్డి అభినందనలు తెలిపారు. కన్హా శాంతి వనాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు.



# శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభం

**తిరుమల :జనవరి15(వార్తా ప్రభ)** పవిత్రమైన ధనుర్మాసం మంగళవారం ముగియడంతో బుధవారం ఉదయం నుండి తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభమైంది. గత ఏడాది డిసెంబరు 16వ తేదీ ఉదయం నుండి ధనుర్మాస ఘడియలు ప్రారంభం కావడంతో డిసెంబరు 17వ తేదీ నుండి శ్రీవారి ఆలయంలో సుప్రభాతం స్థానంలో గోదా తిరుప్పావై పారాయణం కొనసాగింది. అయితే జనవరి 14వ తేదీ ధనుర్మాస ఘడియలు పూర్తికావడంతో, జనవరి 15వ తేదీ నుండి యథాప్రకారం శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునః ప్రారంభమైంది.

## గోసేవలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం,జనవరి15(వార్తా ప్రభ)** కుటుంబ సమేతంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడలో గోవులకు పూజలు చేసిన మంత్రి అచ్చెన్నాయుడు. రైతులకు వ్యవసాయంలో చేదోడుగా ఉంటున్న పశు సంపద దైవంతో సమానం. ఎన్డీయే ప్రభుత్వంలో పశు సంపద పరిరక్షణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్న మంత్రి అచ్చెన్నాయుడు. రాష్ట్ర వ్యాప్తంగా పశువులకు మినీ గోకులం షెడ్ల నిర్మాణాలు, పశు గ్రాస క్షేత్రాలకు రాయితీ వంటి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించామన్న మంత్రి అచ్చెన్నాయుడు. మున్ముందు రాష్ట్ర వ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి, పశు సంపద పరిరక్షణకు, గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.


**NOTICE**
**In the Court of the Prl. District Sessions Judge At Machilipatnam**
Crl. M.P. No. 386/2024
In
Crl. A /2025

Between :-
Smt. Velpuri Asha Jyothi
... Petitioner/Appelent
Vs
Velpuri Mahesh And Others
... Respondents/Respondents

To
Velpuri Mahesh, S/o. Anjaneyulu,
Male, Aged About 37 Years,
A.C. Mechanic, R/o. 61-9/4-15,
Poorna Chandra Nagar,
Krishna Lanka, Vijayawada.

పై నంబరు పిటీషన్‌ను, మీపై, మరియు ఇతర రెస్పాండెంట్స్‌పై దాఖలు చేయగా, మీరు సదరు పిటీషన్ యొక్క నోటీసు తీసుకొనక అనేక వ్యాయిదాలు కాలయాపన చేయుచున్న దరిమిలా శ్రీ కోర్టు వారు ది. 7-1-2025 తేదీన పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసిన దరిమిలా, ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయబడినది. కావున మీరు సదరు పిటీషన్‌పై ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల, స్వయముగా గాని, మీ తరపున ప్లీడరు గారి ద్వారా గాని మీ అభ్యంతరములను ది. 20-01-2025 తేదీ ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టు వారు ముందు హాజరై తెలియచేయగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడునని తెలియజేయుచున్నాము.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
**K.J. దయానంద్ కుమార్**
**G. అభిషేక్**
న్యాయవాదులు
విజయవాడ.
సెల్ : 9885949656
మచిలీపట్నం.
15-1-2025


# సంక్షోభంలో మిర్చి రైతు

**భారీగా ధరలు పతనంఎకరాకు గరిష్టంగా రూ.లక్షన్నర వరకు నష్టం**

**గుంటూరు: జనవరి15(వార్తా ప్రభ)** రాష్ట్రంలో మిర్చి రైతులు సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. గత ఏడాది కాలంగా ధరల తగ్గుదలతో మిర్చి సాగు గిట్టుబాటు కాక రైతులు అల్లాడుతున్నారు. పెట్టుబడి పెరగడం, ఆదాయం తగ్గడంతో ఎకరా ఒక్కంటికీ లక్షన్నర రూపాయల వరకూ రైతులు నష్టపోతున్నారు. 2019-20, 2020-21లో సగటు ధర రూ.12 వేలు లభించింది. 2021-22లో రూ.13 వేలు, 2022-23లో రూ.20,500., 2023-24లో రూ.20 వేలు వచ్చాయి. 2024-25లో ఈ ధర రూ.13 వేలకు పతనమైంది. గత ఏడాది జనవరి నుంచి ఈ ఏడాది జనవరి వరకు గరిష్ట సగటు ధర రూ.13 వేలు దాటలేదు. కరోనా సమయంలో కొంత ఇబ్బంది ఎదురైనా ఆ తర్వాత రెండేళ్లు పరిస్థితులు ఆశాజనకంగా ఉన్నాయి. అయితే, 2024, 2025లో ధరల పతనం కొనసాగుతోంది. 2022, 2023 సంవత్సరాల్లో మార్కెట్‌లో ధరలు బాగా ఉండడంతో ఇదే తరహాలో ధరలు పెరుగుతాయని ఆశించి రైతులు మిర్చి సాగుపై ఆసక్తి కనబర్చారు. అనూహ్యంగా గతేడాది జనవరి నుంచి ధరలు తగ్గడంతోకోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసిన సరుకు కదలడం లేదు.

# 2025లో జీతాలు 9.4శాతం పెరిగే ఛాన్స్

## అందరికన్నా ఆ ఉద్యోగులకే ఎక్కువ హైక్!

**న్యూఢిల్లీ** :ప్రైవేటు ఉద్యోగులకు శుభవార్త. ఈ ఏడాది మన దేశంలోని వివిధ రంగాల వేతన జీవులకు సగటున 9.4 శాతం మేర వేతనాలు పెరిగే అవకాశం ఉంది. హెచ్ఆర్ కన్సల్టింగ్ కంపెనీ 'మెర్సర్' నిర్వహించిన టోటల్ రెమ్యునరేషన్ సర్వే (టీఆర్ఎస్)లో ఈ అంశాన్ని గుర్తించారు. గత ఐదేళ్లుగా భారతదేశంలో ఉద్యోగుల వేతనాలు క్రమంగా పెరుగుతున్నాయని వెల్లడైంది. ఈ క్రమంలోనే 2020 సంవత్సరంలో 8 శాతం మేర వేతనాలు పెరిగాయని గుర్తు చేసింది. దేశ ఆర్థిక వ్యవస్థలో బలమైన వృద్ధి, నైపుణ్యం కలిగిన మానవ వనరులకు ఉన్న డిమాండ్ కారణంగా వేతనాల పెంపునకు కంపెనీలు సిద్ధపడుతున్నాయని సర్వే నివేదికలో ప్రస్తావించారు. ఈ సర్వేలో భారత్‌లోని 1,550కిపైగా కంపెనీలు పాల్గొన్నాయి. ఇవన్నీ విభిన్న రంగాలకు చెందినవి. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, కన్జ్యూమర్ గూడ్స్, ఫైనాన్షియల్ సర్వీసులు, తయారీ రంగం, వాహన రంగం, ఇంజినీరింగ్ రంగాల కంపెనీలను సర్వే చేశారు.

**వాహన రంగం టాప్** ఈ ఏడాది వేతనాల పెంపులో వాహన రంగం ముందంజలో ఉంటుందని 'మెర్సర్' సంస్థ సర్వే నివేదిక తెలిపింది. ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాల పెంపు 8.8 శాతం నుంచి 10 శాతం దాకా ఉండొచ్చని పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్, కేంద్ర ప్రభుత్వ 'మేకిన్ ఇండియా' మిషన్ అనేవి వాహన రంగానికి ఊతమిస్తున్నాయని నివేదిక తెలిపింది.

**రెండో స్థానంలో మాన్యుఫాక్చరింగ్? -ఇంజినీరింగ్ రంగం** వేతనాల పెంపులో రెండో స్థానంలో తయారీ-ఇంజినీరింగ్ రంగం ఉంది. ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ ఏడాది 8 శాతం నుంచి 9.7 శాతం మేర వేతనాలు పెరిగే అవకాశం ఉందని సర్వేలో వెల్లడైంది. తయారీ రంగం బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ఇందుకు ఊతం ఇవ్వనున్నాయి.

**సర్వే నివేదికలోని కీలక అంశాలివే!** ఈ ఏడాది భారత్‌లోని చాలా కంపెనీలు ఉద్యోగ నియామకాలను చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ సర్వేలో పాల్గొన్న 37 శాతం కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, కార్మికులను భర్తీ చేసుకునేందుకు కంపెనీలు ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఈ ఏడాది వివిధ రంగాల కంపెనీల నుంచి దాదాపు 11.9 శాతం మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా వైదొలగే అవకాశం ఉంది. 2025లో వ్యవసాయ-రసాయన పరిశ్రమల నుంచి 13.6 శాతం మంది ఉద్యోగులు, షేర్డ్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ల నుంచి 13 శాతం మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా వైదొలగే అవకాశం ఉంది. ఆయా రంగాల్లో నిపుణులకు భారీ డిమాండ్ ఉన్నందువల్లే ఈ విధంగా ఉద్యోగుల వలసలకు ఆస్కారం ఏర్పడనుంది. ఈ సంవత్సరంలో తమ ఉద్యోగులకు 'పనితీరు ఆధారిత వేతనాల చెల్లింపు' పద్ధతిని అమలు చేసేందుకు మొగ్గు చూపుతున్నామని సర్వేలో పాల్గొన్న 75 శాతానికిపైగా కంపెనీలు తెలిపాయి.



## పార్క్ లు ప్రజలకు ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తాయి-శాసనసభ్యులు గాంధీ

**శేరిలింగంపల్లి,జనవరి 15 (వార్తాప్రభ)**:గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మోహర్ పార్క్ ను కుటుంబ సభ్యులతో కలిసి పార్క్ ను సందర్శించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూశేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.సంక్రాంతి పర్వదినం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు సేద తీరడం జరిగినది అని,పిల్లలు ఆడుకోవడానికి అనువుగా తీర్చిద్దిద్దడం జరిగినది అని, పార్క్ లో కుందేలు,బాతులు,కోళ్లు అన్ని రకాల పక్షులు ఉన్నాయి అని,అన్ని రకాల మొక్కలు ఒకే ప్రాంతంలో ఉండి ప్రజలకు స్వచ్ఛమైన,ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటం ఎంతో శుభసూచికం.గుల్ మోహర్ పార్క్ కాలనీ కి జాతీయ స్థాయిలో అవార్డు రావడం చాలాసంతోషకరమైన విషయం అభినదించదగ్గ విషయం అని , గుల్ మోహర్ పార్క్ కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం గొప్ప విషయం అని,పార్క్ ను జాతీయ స్థాయిలో గుర్తింపు కు తీసుకురావడానికి కృషి చేసిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులను,కాలనీ వాసులు ప్రత్యేక అభినందిస్తున్నాను అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.కాలనీ అసోసియేషన్ మరియు కాలనీ వాసుల అందరి సమిష్టి కృషి తో అవార్డు వచ్చింది అని.ఇతర కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు.పార్క్ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో పల్లెటూరి వాతావరణం తో అన్ని రకాల పక్షులతో అలరిస్తు ప్రజలందరి కి ఆహ్లాదం పంచుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో గుల్ మోహర్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం,పిఏసీ చైర్మన్ గాంధీ మనవడు ఆర్య వీర్,మనవరాలు అన్య మరియు నాయకులు కావూరి అనిల్,పోతుల రాజేందర్,కాశినాథ్ యాదవ్,అనంద్ మరియు తదితరులు పాల్గొన్నారు

## శిల్పారాములు సంక్రాంతి సంబరాల సందడి





**శేరిలింగంపల్లి,జనవరి 15 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో సంక్రాంతి సంబరాల సందడి అంబరాన్ని అంటింది.నగరవాసులు అధిక సంఖ్యా లో పాల్గొని శిల్పారామా సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు.పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దులు,హరిదాసులు, బుడబుక్కల,జంగమదేవరులు, ఎరుకల సాని,సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వారు పంపించిన యక్షగానం,గారడీ గొంబె జానపద నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నవి.కనుమ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం శ్రీనివాస సంస్థాన్ వారు మహిషాసుర మర్దిని యక్షగానం,మరియు నాట్య గురువులు పద్మ కళ్యాణ్ శిష్య బృందం వినాయక కౌతం,జయ జయ దుర్గే,గొబ్బియల్లో గొబ్బియల్లో,మరి మరి నిన్నే , నారాయణతే నమో నమో , అమ్మ ఆనంద దాయిని, కొలువైతివారంగా సాయి, జతిస్వరం,కాదనకుతూహల తిల్లాన మొదలైన అంశాలను డాక్టర్ జ్యోతి శేఖర్,లహరి, తన్మయి,జానకి శృతి,త్రిపుర, శ్రీలత,అధ్య,సహస్ర,ఉదయశ్రీ, అవంతిక,వరుణ్య,లక్ష్మి మహిత, హాసిని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## కె.యం. ప్రతాప్ నివాసంలో ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు



**కుత్బుల్లాపూర్ జనవరి 14 (వార్తాప్రభ)** : మకర సంక్రాంతి పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ మంగళవారం తన నివాసంలో ఘనంగా సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి గాలిపటాలను ఎగురవేశారు.

# భౌతిక దాడి హేయమైన చర్య!!

❑ షార్ట్ ఫైర్ ఉద్యోగి చెవి పగలగొట్టడం అహంకారపు నేరం ❑ కారకులు "హెడ్ ఓవర్ మెన్"ను సస్పెండ్ చేయాలి❑ 11వ గని పిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 15 (వార్తాప్రభ ప్రతినిధి)** తోటి సింగరేణి ఉద్యోగిపై భౌతిక దాడి హేయమైన చర్య అని అభివర్ణించారు రామగుండం రీజియన్ వన్ 11వ గని పిట్ సెక్రటరీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు వాసర్ల జోసెఫ్. షార్ట్ ఫైర్ మన్ అజయ్ అనే ఉద్యోగిపై డ్యూటీ సమయంలో హెడ్ ఓవర్ మెన్ చేయి చేసుకొని చెవి పగలకొట్టడం సిగ్గుమాలిన, దిమాక్ లేని, అహంకారపు నేరంగా పరిగణిస్తూ.... జనరల్ మేనేజర్, అధికారులు, డిసిప్లినరీ కమిటీ విచారణ జరిపి సంబంధిత హెడ్ ఓవర్ మెన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు నాయకులు జోసెఫ్. అవసరమైతే లా అండ్ ఆర్డర్ పోలీసులకు సైతం ఫిర్యాదు చేసి సంబంధిత కారుకునిపై చట్టపరమైన చర్యలు సైతం తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరొకమారు ఇలాంటి సంఘటనలు జరగకుండా డిసిప్లీనరీ కమిటీ ఆధ్వర్యంలో గని ఆవరణలో నెలకు రెండు, మూడు సార్లు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి అని టీబీజీకేఎస్ ఆర్జీ1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్, బ్రాంచ్ సెక్రటరీ పల్లె సురేందర్ డిమాండ్ చేశారు.

# "టాస్క్"లో శిక్షణ... భవిష్యత్తుకు రక్షణ!!

❑ చదువు తర్వాత నైపుణ్యం కోసం "టాస్క్"లో చేరండి ❑ ఇంటర్వ్యూలను, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొండి ❑ యువత నైపుణ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా ❑ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 15 (వార్తాప్రభ ప్రతినిధి)**"టాస్క్"లో శిక్షణ... భవిష్యత్తుకు రక్షణ అని తెలిపారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు బుధవారం ప్రకటనలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ పెద్దపల్లి సెంటరులో ఈనెల పదవ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతున్నదని, అలాగే 20వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని సదవకాశాన్ని విద్యార్థులు తమ ఎడ్యుకేషన్ పూర్తి అయిన తర్వాత తమ నైపుణ్యం కోసం వినియోగించుకోవాలి అని సూచించారు. చదువు పూర్తయిన తర్వాత స్కిల్స్ లో వెనుకబడి ఉన్న యువత ఇంటర్వ్యూ అనగానే భయపడి పోయి ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న నేపథ్యంలో, వారికి నైపుణ్యం మెరుగుపరచడం కోసం, ధైర్యాన్ని భరోసాను అందించడం కోసం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు బృహత్తరమైన ఆలోచన విధానంతో టాస్క్ సెంటర్ రాష్ట్ర మంతటా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కసారి టాస్క్ లో శిక్షణా పూర్తి చేసుకున్నట్లయితే యువత ధైర్యంగా ఇంటర్వ్యూలను ఎదుర్కొని ఉద్యోగ అవకాశాలు పొందుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో టాస్క్ ఆఫీసులో ఇతర వివరాలకు సంప్రదించవచ్చని టాస్క్ ఆఫీస్ అధికారులు ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

# దైవం ఎమ్మెల్యే రూపంలో!!

■ మృత జర్నలిస్ట్ కుటుంబానికి లక్ష సహాయం ■ కుటుంబానికి అన్నివేళలా తోడుగా నిలుస్తాం ■ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 15 (వార్తాప్రభ ప్రతినిధి)**దైవం ఎమ్మెల్యే రూపంలో ప్రత్యక్షమై గుండెపోటుతో మరణించిన జర్నలిస్ట్ చిరంజీవి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేశాడని బాధితుల తరపున బంధువులు, మిత్రులు తమ భావనను వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోనికి వెళితే..... రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మంగళవారం సంక్రాంతి పర్వదినం రోజున సాయంత్రం బాధిత కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయలను కుటుంబ సభ్యులైన మృత జర్నలిస్టు చిరంజీవి సతీమణికి, పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి అన్నివేళలా తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే. అన్ని బంధాలు దూరమవుతున్న నేటి వ్యాపార సంబంధపు సమాజంలో ఏ సంబంధం లేకపోయినా లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మంచి మనసును పలువురు ప్రశంసిస్తున్నారు.


## వార్తా ప్రభ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు జనవరి 15 (వార్త ప్రభ)**2025 నూతన సంవత్సర వార్తా ప్రభ తెలుగు దినపత్రిక క్యాలెండర్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఆధ్వర్యంలో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, వార్తా ప్రభ తెలుగు దినపత్రిక దినదిన అభివృద్ధి చెందుతూ నూతన వరవడితో వార్తలు రాస్తూ ప్రజాధరణ పొందాలని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలని, సమాజంలో నెలకొన్న అసమానతలు, అవినీతి అక్రమాలను, బయట పెడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష న్యూస్ ఇండియా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వీరాంజనేయులు, ప్రభ పత్రిక విలేఖరి గాదె కృష్ణ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదాన వితరణ

**కోనంకి వాసవి కృష్ణ పుట్టినరోజు సందర్భంగా వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు.**



**గుంటూరు: జనవరి15(వార్తా ప్రభ)** మన భారతీయ సంస్కృతిలో అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తుంటాము. అలాంటి అన్నం దొరకని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారు. వారికి ఒక పూటైనా సరే అన్నం ఏర్పాటు చేసినట్లయితే వారి ఆకలి తీర్చిన వారవుతాము అని ట్రస్ట్ చైర్ పర్సన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ అన్నారు.ట్రస్టు సభ్యులు కోనంకి మురళీకృష్ణ యాదవ్ కుమార్తె కోనంకి వాసవి కృష్ణ పుట్టినరోజు సందర్భంగా స్థానిక నాయుడు పేట లోని డంపింగ్ యార్డ్ లో సుమారు వందమంది పైగా నివసిస్తున్న పేద ప్రజలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ట్రస్ట్ సభ్యులు పేదలు నివసిస్తున్న పలు ప్రదేశాలను ఎంచుకొని అక్కడ వారికి భోజనం ఏర్పాటు చేయడం వల్ల చాలా సంతృప్తి కలుగుతుంది. ఈ విధంగా చేస్తున్న అన్నదాన కార్యక్రమాలలో భాగంగా బుధవారం నాయుడుపేట డంపింగ్ యార్డ్ లో నివసిస్తున్న పేదలకు అన్నదానం తో పాటుగా పిల్లలకు ఆట వస్తువులు, స్నాక్స్, దుస్తులు మరియు కొన్ని నిత్యవసరాలు వారికి అందజేయడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు కోనంకి మురళీకృష్ణ యాదవ్ తెలియజేశారు. నిరుపేదలకు ఆహారం అందించడం, పలు గ్రామాలలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం, విద్య రంగం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యా ఉపకరణాలను అందించడం మరియు మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడం పలు కార్యక్రమాలు ట్రస్ట్ తరఫున జరుగుతున్నాయని ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటరీస్ రాధా కృష్ణ, కృష్ణ తేజ, హర్ష, చరణ్, దుర్గాప్రవీణ్ మరియు సంతోష్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

–గౌ" శ్రీ"మంద కృష్ణ మాధిగ అద్వర్యం లో
– లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమంలో
– వేములపల్లి లో డప్పులతో మాదిగలు ప్రచారం



**దంతాలపల్లి జనవరి15(వార్తా ప్రభ)** మండలంలోని వేములపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో చేలో హైదరాబాద్ ఫిబ్రవరి 07 విజయవంతం కోసం గ్రామాల్లో డప్పులతో మాదిగల కళా ప్రదర్శన నిర్వహించారు,మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఏ బి సి డి వర్గీకరణ చెయ్యాలని కోరారు మాదిగ రిజర్వేషన్ కొరకు మాధిగప్రజనీకాం అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ గౌరవ నాయకులు గుమ్మడవెల్లి వెంకన్న బాబు,పంతం విజయేందర్, గుమ్మడవెల్లి పర్శయా, గుమ్మడవెల్లి ఉప్పలయ్యా,గుమ్మడవెల్లి పర్శయ్య చింతకింది వెంకన్న, గుమ్మడవెల్లి ఎల్లయ్య,గుమ్మడవెల్లి సాలయ్య,గుమ్మడవెల్లి వీరస్వామి తడితరులపాల్గొన్నారు.మాదిగ డప్పు కళాకారుల నూతన కార్యవర్గం ఎన్నిక లిగుమ్మవెల్లి శ్రీకాంత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు నవిల ప్రశాంత్ ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య వెంకన్న సహాయ కార్యదర్శి అనిల్ గౌరవ సలహాదారు గుమ్మడవెల్లి రవి, గుమ్మడవెల్లి ఎల్లయ్య గుమ్మడవెల్లి రవి,గుమ్మడవెల్లి ఉప్పలయ్యా,,

## విజేతలకు బహుమతులు అందించిన విస్సన్నపేట గ్రామ సర్పంచి

**విస్సన్నపేట జనవరి15(వార్తా ప్రభ)** స్థానిక మండల కేంద్రంలో తిరువతమ్మ గుడి వీధిలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించగా 20 మంది మహిళలు పాల్గొనడం జరిగింది. పలు రకాల రంగులతో ఏర్పాటు చేసిన చుక్కల ముగ్గుల పోటీ కార్యక్రమంలో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు మిగిలిన 17 మందికి కూడా బహుమతులు అందించి తమ ఉదారతను విసన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీ అంటే వారి హస్తలాగవంవాడిన రంగులు నైనానందం గా తీర్చిదిద్దిన వైనాన్ని పరిగణలోకి తీసుకోవాలని మనం బహుమతులు ఇచ్చేది ముగ్గులకు మాత్రమేనని ముగ్గులలో ఉన్న బొమ్మలకు కాదని మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి ఇంట ఆ ఇంటి గృహిణి వేసే ముగ్గులే అందాన్నిస్తాయని చూసినవారికి మహాదానందాన్ని ఇవ్వటం జరుగుతుందని ఆమె చెప్పారు.



## ఊహించని ఎంట్రీ ఇచ్చిన తిరువూరు ఎమ్మెల్యే



**విస్సన్నపేట జనవరి15(వార్తా ప్రభ)** స్థానిక మండలంలో కోడిపందాలు కార్యక్రమానికి తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల రాకతో సర్వత్ర ఆశ్చర్యం చెందటం జరిగింది. ఆయన బుల్లెట్ పై డిజిటలైజ్డ్ వలయాకార ప్రాంగణంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) తో కలిసి బైక్ పై వెళుతూ ప్రేక్షకులకు విష్ చేయడం జరిగింది. బైక్ పై శాసనసభ్యుని సారధ్యంలో వెనుక కూర్చున్న దాబా శ్రీను ను చూసి కృష్ణార్జునల వలె ఉన్నారంటూ పరిసర ప్రాంత వాసులు సర్వత్ర అనుకోవడం జరిగింది.

## పిడికిటి ని పరామర్శించిన వై ఎస్ ఆర్ సిపి నేత వేల్పుల..



**పెనుగంచిప్రోలు, జనవరి 15( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మం డలం లోని అనిగండ్లపాడు గ్రామం. వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు,మాజీ సొసైటీఅధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు అనే విషయం తెలుసుకొని వారి స్వగృహం నందు పరామర్శించి ఆరోగ్యం గురించి వివరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ తెలుసుకున్నారు.



# ముగిసిన సంక్రాంతి పందెరం

**- భోగి నుంచి కనుమ వరకు జోరుగా కోడి పందేలు, పేకాట, గుండాట, నెంబర్లాట, మూడు ముక్కలాట**

**- పరవళ్లు తొక్కిన మద్యం... రెచ్చిపోయిన పందెం రాయుళ్లు**

**ఇబ్రహీంపట్నం, జనవరి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):**:- సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మూడు రోజులు అంతటా కోడి పందేలతో హోరెత్తిపోయింది. భోగి నుంచి కనుమ వరకు పందెం రాయుళ్లు కాయ్ రాజా కాయ్ అంటూ హల్ చల్ చేశారు.



పెద్దలు, యువత అధిక శాతం మంది కోడిపందేల బరుల్లో గడిపేశారు. బరిలో కోళ్లు తలపడుతుంటే బరి బయట పందెం రాయుళ్లు ఉత్సాహంగా పందేలు కాశారు. సంస్కృతి, సంప్రదాయాల మాటున కోడి పందేల రాయుళ్లు కోళ్లకు కత్తులు కట్టారు. మండల పరిధిలోని చిలుకూరు, మూలపాడు, జూపూడి చినలంక, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, తుమ్మలపాలెం, గ్రామాల్లో కోడి పందేలు జోరుగా సాగాయి. మూడు రోజుల్లో దాదాపు రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్లు చేతులు మారి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో భోగి రోజు నుంచి పందేలు జోరుగా సాగిపోయాయి. పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలకు పరిసర ప్రాంతాల నుంచి పందెం రాయుళ్లు, జూదరులు, వీక్షకులు కార్లు, బైక్ లపై పెద్ద ఎత్తున తరలిరావడంతో తిరునాళ్ల వాతావరణం తలపించింది. అనధికార మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో మద్యం ఏరులై పారింది.

# క్రీడా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**14వ ఆల్ ఇండియా 20వ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభించినమంత్రి సుభాష్**



**రామచంద్రపురం, జనవరి15(వార్తా ప్రభ)** క్రీడా రంగానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు గారి ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో 14 వ ఆల్ ఇండియా %డ% 20వ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటీలను మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ లు కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశించి మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. ఒత్తిడి లేని విద్య విద్యార్థుల్లో మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో 7 రాష్ట్రాలకు చెందిన ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, చత్తీస్గడ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారన్నారు. మరో ముఖ్య అతిథి అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలోనూ క్రీడా హబ్ ను ఏర్పాటు చేసి జాతీయ స్థాయి శిక్షణ ఇస్తామన్నారు. వివిధ రాష్ట్రాలు,జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపడతామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులు రాబట్టి క్రీడాకారుల సంక్షేమానికి పాటుపడతామన్నారు. బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సెలికాని స్టాలిన్, ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి లు మాట్లాడుతూ ఈ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటీలు ఈనెల 14 నుంచి 17 వరకు (నాలుగు రోజులు పాటు) జరుగుతాయన్నారు. ఈ బాస్కెట్బాల్ పోటీల్లో ఏడు రాష్ట్రాలకు సంబంధించి 29 పురుషుల జట్లు, 16 మహిళా జట్ల క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కౌన్సిలర్ తోట అమ్మాజీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సాంప్రదాయాలు అలవర్చుకోవాలి



**కాకినాడ జనవరి15(వార్తా ప్రభ)** నేటి తరం చిన్నారులు సంప్రదాయాలు అలవర్చుకోవాలని ఆలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు అన్నారు.ఎస్ఎస్ఎన్ అలయన్స్ వివేకానంద క్లబ్ ఆధ్వర్యంలో కాకినాడ శాంతినగర్ లో గల శ్రీ రామకృష్ణ పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిస్టిక్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి తరం పిల్లల చిన్నారులకు భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ వారికి మన సంస్కృతి తెలియజేయాలని అన్నారు. అనంతరం విజేతలకు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగాఎం.సుభద్ర ఆర్ సి, కె.రజనీ గౌరీ,జెడ్సికె.శ్రీదేవి ఆర్ సి ఎస్ బాలా త్రిపుర సుందరి రెయిన్బో కలర్ ప్రెసిడెంట్,మొదలగు క్లబ్ సభ్యులు వ్యవహరించారు.

# న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

- సీనియర్ జర్నలిస్టు,రచయిత యేమినేని వెంకట రమణకు........
- ప్రజావైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శ్రావణ్ కుమార్ లకు ఘన సత్కారం







**విజయవాడ పశ్చిమ జనవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థిని విద్యార్థులు చేతుల మీదుగా ముఖ్య అతిథులకు శ్రేయోభిలాషులకు దాతలకు సంక్రాంతి ఆతిథ్యం ఇచ్చి పండగ ప్రాముఖ్యత వివరించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, రచయిత, నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ పాల్గొన్నారు. ఆయనకు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమ్మతల్లి రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఘన సత్కరించారు. నగర ప్రముఖులు ప్రజా వైద్యశాల డాక్టర్ శ్రావణ్, జనసేన కార్యకర్త కుర్మారావు భోగి రోజున సంస్థ విద్యార్థిని విద్యార్థులతో జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ వైద్య సేవలను కొనియాడుతూ ఆయాన్ని ఘనంగా సన్మానించారు. కొంతమంది ప్రముఖులు ఆర్.టి.ఐ మీడియా సభ్యుడు రూపునాథ్, గురు భవాని పోలవరపు దుర్గారావు, సర్వమత సామరస్యాన్ని చాటుతూ సంస్థ తరపున ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో కూడా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు భాష తదితరులు పాల్గొని విద్యార్థినీ విద్యార్థుల ఆతిథ్యాన్ని స్వీకరించి సంస్థ తరపున సత్కారం అందుకున్నారు. అనంతరం సంస్థ నిర్వహిస్తున్న సేవలను అతిథులు ప్రముఖులు దాతలు ప్రశంసిస్తూ సంస్థకు మరింత సాహసహకారాలు అందిస్తే ఇంకా ఎన్నో విజయాలను విద్యార్థి విద్యార్థులకు పెద్దలు పట్ల భక్తిశ్రద్ధలు సాంప్రదాయాలను నేర్పిస్తూ వారిని ఉన్నత స్థానాల్లో నిలబత్తే ప్రయత్నం చేస్తున్న సాయి వినయ్ సేవలను వక్తలు కొనియాడారు. ఈ క్రమంలో విద్యార్థులు కూడా చదువుల పట్ల ఆకర్షలే చెడు అలవాట్లకు దూరంగా ఉండటం గర్వకారణంగా ఉందని వినయ్ అన్నారు. ఈ సంస్థ సేవలను అధికార ప్రతినిధులు అధికారులు గుర్తించి వారికి సరైన సహాయ సహకారాలు గుర్తింపు అందించేలా చేకూరాలని ప్రస్తుతం సంస్థ నిర్వాహన సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ చిరు ఉద్యోగి అవటంతో ఆర్థిక ఇబ్బందులతో నిర్వహణకష్ట కాలంగా మారిందని,అందరు కూడా కలిసి ముందుకు వచ్చి మన వంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల, గోవింద్, అయ్యప్ప, బుజ్జి, అజయ్, నిఖిల్, చైతన్య, రాము, సంస్థ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులను ఆదుకోవడంలో బేబీ సరోజినిది అందెవేసిన చెయ్యి

**సమాజ సేవే పరమార్థంగా భావిస్తూ అనేక మందిని అక్కున చేర్చుకొనిన ఔదార్యవంతురాలు...**



**గుంటూరు జనవరి 15 (వార్తాప్రభ ప్రతినిధి):**- " పిట్ట కొంచెం కూత ఘనం " అన్నట్లుగా గుంటూరు పట్టణానికి చెందిన గాయకోటి బేబీ సరోజినీ చిన్నపాటి వస్త్ర వ్యాపారాన్ని నిర్వహిస్తున్నను ఆపదలో ఉన్న నిరాశ్రయులను తన శక్తి కొలది దాన ధర్మాలు చేసి ఆదుకోవడంలో ముందుండే గొప్ప మనస్విని పరురాలు బేబీ సరోజినీ. వివరాల్లోకి వెళితే గుంటూరు పట్టణ శివారు ప్రాంతమైన గోరంట్లలో ఉన్న ఓ అనాధ మహిళా ఆశ్రమములో



నిరాయుశ్రులై తలదాచు కొంటున్న మహిళా అభాగ్యులు సంక్రాంతి పండుగ సమయవేళయందు ఏ సహాయమందక అలోలక్ష్మణా అంటూ బిక్క మొఖాలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆనోటా ఈనోటా ద్వారా విన్న గాయకోటి బేబీ సరోజినీ సాటి మహిళగా చెమ్మగిల్లిన కళ్ళతో చలించిపోయి తాను నిర్వహిస్తున్న వస్త్ర వ్యాపార అంగడిలోని చీరలను తన మహిళా మిత్రబృందం తోడుగా అభాగ్యులైన మహిళా ఆశ్రమానికి తీసుకెళ్ళి చూడముచ్చటైన చీరలను ఆ మహిళామ తల్లులకు పంపిణీ చేసి కనుమ పండుగ వేళ ఉసూరుమంటున్న వారి మోములో చిరునవ్వులు పూయించి తన అమూల్యమైన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సేవా తత్పర్యురాలైన గాయకోటి బేబీ సరోజినీ మాట్లాడుతూ ఇలపై మానవ జన్మతో పుట్టినవారు సద్గుణ భావనా లక్షణాలను వ్యక్తపరస్తూ.... కాలం కలిసిరాక పడరాని పాట్లుతో అనేక ఆపదలతో అలమటిస్తున్న వారికి తోటి మానవునిగా సహృదయంతో స్పందించి తనకున్నంతలో మానవత్వాన్ని జోడించి ఆదుకునే గుణాత్మకతను వ్యక్తం చేసిన నాడే ఈ జన్మకు న్యాయం చేసినవారమౌతామని తెలిపారు. సమాజ సేవా తాపత్రయురాలైన గాయకోటి బేబీ సరోజినీని పలువురు మహిళా సంఘాలు నిండు మనస్సుతో అభినందించడమే కాకుండా ఆ దేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళు సిరిసంపదలతో హాయిగా వర్ధిల్లాలని కోరుతున్నట్లు తెలిపారు.

# వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 17వ తారీకు జరిగే క్యాబినెట్ మీటింగ్ ముట్టడి

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు పిలుపు**




**విజయవాడ పశ్చిమ జనవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ హనుమాన్ పేట దాసరి భవన్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో లంకా గోవిందరాజులు, అధ్యక్షురాలు జి మమత లు ఈ నెల 17 న జరిగే క్యాబినెట్ మీటింగ్ ని ముట్టడిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లను కొనసాగించాలని వాలంటీర్లకు న్యాయం చేయాలని వాలంటీర్ వ్యవస్థ కావాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లు జీవితాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలక్రిందులుగా చేశారని, ఉగాది పండగ రోజు శుభవార్త చెప్తానని నమ్మ పలికి వాలంటీర్ల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు వాలంటీర్ల జీవితాలను ఆడుకున్నారని, వాలంటీర్లను నమ్మించి గొంతు కొచారని అన్నారు. శాసనమండలి సమావేశాల్లో వాలంటీర్ వ్యవస్థ లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రకటించడం సిగ్గుచేటని, ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎన్డీఏ కుటమికి వాలంటీర్లు వ్యవస్థ లేదనేటువంటి విషయం తెలియదా అని , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వాలంటీర్లు ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ప్రకారం 260000 మంది వాలంటీర్లకు న్యాయం చేస్తూ ప్రకటించాలని, వాలంటీర్ల వ్యవస్థ లేదని మంత్రి ప్రకటించడం సిగ్గుచేటని ఎన్నికల సమయంలో వాలంటీర్ల వ్యవస్థను వాలంటీర్లను గత ప్రభుత్వం అన్యాయం చేసిందనే విషయం ఈ ప్రభుత్వ పెద్దలకు తెలియదా అని 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునాయుడు నిబద్ధత నిలబెట్టుకోవాలని గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ గురించి సరైనటువంటి పద్ధతి ప్రకారం నియామకాలు చేయకపోతే ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఉన్నటువంటి వాలంటీర్లను కొనసాగిస్తూ వాళ్లకు ఉద్యోగ భద్రత కలిగిస్తూ ప్రస్తుతం ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని కోరారు. గత ఆరు నెలలుగా బకాయిలు చెల్లించాలని ఎన్నికల హామీ ప్రకారం పదివేల గౌరవ వేతనం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసినటువంటి వాలంటీర్లను మానవతా హృదయంతో కొనసాగిలా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరారు.వాలంటీర్ల సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ తో పాటు, తూర్పుగోదావరి జిల్లా,నల్లజర్ల మండలం మన తోటి వాలంటరీ బైపా గౌతమి ఆర్థిక ఇబ్బందులు పడుతూ, ఏమి చేయాలో తెలియక ఆత్మహత్య చేసుకున్న బైపా గౌతమి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని క్యాబినెట్ మీటింగ్ ముట్టడించడం జరుగుతుందన్నారు. అనంతరం సీఎం కి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుంది.ఈ ప్రెస్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ నాయకులు పి నరేష్, దమ్ము రమేష్, శ్రీలక్ష్మి, జహీరుద్దీన్, ఏఐవైఎఫ్ నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, గాడి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి వారి నగరోత్సవం





**విజయవాడ పశ్చిమ, జనవరి 15 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక కొత్తపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి నగరోత్సవం మంగళవారం వన్ టౌన్ వీధుల్లో ఘనంగా జరిగింది. దేవస్థానం పాలక కమిటీ అధ్యక్షులు వంజరపు సూర్యారావు, కార్యదర్శి మురపాల దుర్గారావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం వన్ టౌన్ పురవీధుల్లో ఘనంగా జరిగింది. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. శ్రీ వేణుగోపాలస్వామి వారి రథోత్సవం బ్రాహ్మణవీధిలోకి రాగానే మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు స్వామివారి రథం ను భక్తి ప్రపత్తులతో కొద్ది దూరం లాగి స్వామివారికి తన వంతు సేవలు అందజేశారు.

# మధురానగర్లో వైభవంగా శ్రీశ్రీ అంకమ్మతల్లి నగరోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న వెస్ట్ జోన్ ఏ సి పి దుర్గారావు**





**విజయవాడ పశ్చిమ జనవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి )** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని మధురానగర్ లోని శ్రీ శ్రీ అంకమ్మతల్లి శక్తి పీఠంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతి డాక్టర్ లయన్ ఏ శరబందిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వెస్ట్ జోన్ ఏ సి పి దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే ఆయన పూజల్లో పాల్గొన్నారు. తొలిత వందలాది మంది భక్తుల సమక్షంలో అమ్మవారి కి కుంభాభిషేకం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై అమ్మవారి ఉత్సవ మూర్తిని మధురానగర్ లోని ఐదు వీధుల్లో ఊరేగింపు కార్యక్రమంలో వందలాది మంది భక్తులు, సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు, యువతీ యువకులు ఈ ఊరేగింపు లో పాల్గొన్నారు. పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు కు స్థానికులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమం అనంతరం వేలాదిమంది కి అన్నదానం నిర్వహించారు. కాగా ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు,పోలీసు అధికారులకు,హితులకు,సన్నిహితులకు ముఖ్యంగా మహిళా భక్తులకు ఆలయ వ్యవస్థాపకులు, పీఠాధిపతి ఏ శరబందిరావు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం లో అత్యంత వైభవంగా అమ్మవారి జన్మ నక్షత్రం వేడుకలు

**రెండు వేల కిలోల పుష్పాలతో పుష్పార్చ న సామూహిక హెూమాలు**





**విజయవాడ పశ్చిమ జనవరి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పుష్య మాసం పుష్యమి నక్షత్రం శ్రీ దేవి కరుమారి అమ్మ వారు జన్మ నక్షత్రం (సంక్రాంతి పండుగ)సందర్భం గా మంగళవారం పీఠం లో శ్రీ దేవి కరుమారి అమ్మ వారి సామూహిక హెూమం లోక కళ్యాణం కోసం మరియు భక్తుల అభీష్టం కోసం నిర్వహించారు. అలాగే అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా చిన్నారులతో పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు (కరుణ స్వామి) కేక్ కట్ చేయించారు. భక్తులకు మిఠాయిలు పంచారు. అమ్మవారి ప్రీత్యర్థం కొరకు రెండు వేల కిలోలు సువాసన పుష్పాలతో పుష్ప అభిషేకం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఓం శక్తి పరా శక్తి నినాదాలు మార్మోగాయి. శ్రీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు (కరుణ స్వామి) ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు అనంతరం వందలాది మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమం కి పీఠం సభ్యులు తో పాటు భక్తులు అందరు సహకరించి కార్యక్రమం విజయవంతం చేశారు.ఈ కార్యక్రమ లో పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుణ స్వామి తో సహా పీఠం సభ్యులు వెంకట నాగేందర్, జ్ఞానేశ్వర్, ఫణి కుమార్, అమ్మవారి పరమ భక్తురాలు కోడూరు సుందరీ దేవి,చలువాది ప్రకాష్ దంపతులు, కొరగంజి హేమంత్ కుమార్ దంపతులు పాల్గొన్న ఈ వేడుకలకుపీఠం భక్తులు చిన్న శ్రీనివాస్ , మేఘనాథ్, దరిణికోట చరణ్ , లక్ష్మీ ప్రసన్న, తదితరులు సహాయ సహకారం అందించారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుణ దాసు (కరుణ స్వామి) ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# చీడిగలో కోలాహలంగా డివైఎఫ్ఐ సంక్రాంతి ఆటలు

## రోమాన్టిక్ లైఫ్ సినీ గీతాలు ఆడియో విడుదల
## గేయ, నృత్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటుకు నిర్ణయం



**కాకినాడ రూరల్ జనవరి15(వార్తా ప్రభ)** కాకినాడ రూరల్ మండలం చీడిగ గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు సందడి నెలకొనీ కొలహాలుగా జరిగాయి. సంక్రాంతి మూడు రోజులు బాలబాలికులకు, యువకులకు, మహిళలకు ముగ్గులు పోటీలతో పాటు అనేక ఆటలు, పాటలు, నృత్యాలు తదితర అంశాల్లో పోటీలు జరిగాయి. వీటిలో పాల్గొన్న వారందరికీ బహుమతులతో పాటు గెలిచిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక వాటర్ ట్యాంక్ సెంటర్లో బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా వర్తమాన సినీ నటుడు వి. సాగర్, డాన్స్ మాస్టర్ వి. రాజు, ఆర్ట్ డైరెక్టర్ పి. రవి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా సాగర్ హీరోగా నటించిన రోమాన్టిక్ లైఫ్ సినిమాలోని రెండు గేయాలు విడుదల చేశారు. డివైఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి పెద్దింశెట్టి రామకృష్ణ ప్రసంగిస్తూ కొంత మంది వారి స్వార్థం కోసం యువతను పెడదారి పట్టిస్తూ స్కూటర్, సెల్ ఫోన్లు, గంజాయి ఎరగా వేసి గ్రామాల భవిష్యత్ తరాలను నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. వాటి నుండి తమ బిడ్డలను రక్షించుకోవాలని తల్లి దండ్రులకు సూచించారు. సోషల్ మీడియాలో ఆర్ఎస్ఎస్ తన విచ్ఛిన్నకర మతతత్వ భావజాలాన్నీ గుమ్మరిస్తూ ప్రజల్ని చెడగొడుతూ దేశ ప్రజల మధ్య విభజన సృష్టిస్తూ వికృత పైచాచికాన్ని పొందుతుందని విమర్శించారు. గాంధీ, నెహ్రు లాంటి స్వాతంత్ర సమరయోధులను హేళన చేస్తున్న తప్పుడు కథనాలు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజా నాట్యమండలి నాయకులు, జుత్తుగ శ్రీనివాసరావు మాట్లాడుతూ గేయ, నృత్య శిక్షణా కేంద్రాలకు బాలలను పంపి మంచి పౌరులుగా అభివృద్ధి కావడానికి సిద్ధం కావాలని కోరారు. జన విజ్ఞాన వేదిక నాయకులు యు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ మూడత్వాన్నీ విడనాడి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే కార్యాచరణలో సహకరించాలని కోరారు. మురళి, చింతాకుల రాజు ప్రసంగించారు. మూడు రోజుల కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి లోవరాజు కోఆర్డినేట్ చేశారు. కళాకారుల సంఘం నాయకులు అనపర్తి ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ గ్రామ కమిటి నాయకులు ప్రవీణ్, సాయి నిఖిల్, సాయి వెంకట్,డి. శ్రీనివాస్, వినయ్, విజయ్, సతీష్, పార్థు, కోటేశ్వరరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. పెద్దఎత్తున యువతీ యువకులు, మహిళలు సభకు హాజరయ్యారు.

# కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ సాధిస్తాం

## కోనసీమ అభివృద్ధికి సమన్వయంతో పని చేస్తాం
## సంక్రాంతి సంబరాలు ముగింపు సభలో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్



**రామచంద్రపురం,జనవరి15(వార్తా ప్రభ)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల చిరకాల వాంఛ కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ ను సమన్వయంతో సాధించి తీరుతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు వెల్లడించారు. రామచంద్రపురం వి ఎస్ ఎం కళాశాల ప్రాంగణంలో మూడు రోజులపాటు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి ఉత్సవ్ 2K25 సంబరాలు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఇరువురు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవ్-2K25 మెగా సంబరాల్లో పెద్ద ఎత్తున ప్రజల పాల్గొని సంబరాలు చేసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో త్వరలో కోనసీమలో రైలు కూత వినిపిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. గడచిన ఆరు మాసాల్లో సుమారు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, రానున్న సంవత్సరన్నర కాలంలో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన ధ్యేయంగా కృషి జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ బాలయోగి ఆశయాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతామని అన్నారు. త్వరలో కోటిపల్లి -నరసాపురం రైల్వే లైన్ సాధన, అలాగే కోటిపల్లి -అయినవిల్లి రోడ్ కం బ్రిడ్జి ను తీసుకొచ్చేందుకు కృషి జరుగుతుందన్నారు. ఇప్పటికే కేంద్రంతో మాట్లాడి తగిన నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ తనదైన శైలిలో పనిచేస్తూ అభివృద్ధిలో రాజీలేని కృషి చేస్తున్నారు అన్నారు. మంత్రి సుభాష్ ఎవరికి ఏ కష్టం వచ్చినా తక్షణం ఆదుకుంటూ.. చేసే సేవా కార్యక్రమాలు రామచంద్రపురం నియోజవర్గంలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. మంత్రి సుభాష్ సహకారం, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి శుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం గారు జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**ఘనంగా ముగిసిన సంక్రాంతి ఉత్సవ్ 2కె 25 మెగా సంబరాలు** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వివిఎస్ఎం పాఠశాలలో "సుభాష్ నగర్" పేరుతో 3 రోజులు పాటు ఏర్పాటుచేసిన సంక్రాంతి మెగా సంబరాలు ఘనంగా ముగిసాయి. సంబరాల్లో మూడవరోజు సంక్రాంతి రోజున వేలాదిగా జనం తరలి రావడంతో సుభాష్ నగర్ సందడి సందడిగా మారింది. ముఖ్యంగా జబర్దస్త్ టీమ్ రైజింగ్ రాజు, రాంప్రసాద్, దొరబాబు, అప్పారావు ( మహిళా పాత్రధారి ) స్కిట్స్, ఢీ టీం నృత్య కళాకారులు జాను, బృందం చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా జబర్దస్త్ టీం విసిరిన పంచ్ డైలాగులతో సుభాష్ నగర్ కేరింతలు, కేకలతో ఆద్యాంతం నవ్వులు విరిసాయి. ప్రముఖ వ్యాఖ్యాత గణేష్, టీం ఆధ్వర్యంలో మెగా సంబరాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. రామచంద్రపురం నియోజవర్గం ప్రజల వినోదం, ఆనందం కోసం 3 రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన మంత్రి సుభాష్, వారి తండ్రి వాసంశెట్టి సత్యం గార్లపై రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు. అనంతరం మెగా హౌసీ, ఇతర పోటీల్లో విజేతలైన వారికి విలువైన సోఫా సెట్లు, బహుమతులు మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం గారు, వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు.

# ఖాతాదారులకు నాణ్యమైన సేవలందించాలన్నదే మా లక్ష్యం -ఎ.అనిల్‌కుమార్

## ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ డివిజనల్ (విశ్రాంత) చీఫ్ హెడ్ ఎ.అనిల్‌కుమార్






**విజయవాడ జనవరి15(వార్తా ప్రభ)** విజయవాడ:ఖాతాదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించటమే మా లక్ష్యమని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐ ఒ సి ఎల్) డివిజనల్ (విశ్రాంత) ఛీఫ్ హెడ్ ఎ.అనిల్‌కుమార్ అన్నారు.విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డు(బందరురోడ్డు)లోని పైలెట్ సర్వీస్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ఆవరణలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డీలర్స్ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా వినియోగదారులకు ఉచిత బహుమతిగా వారి కుటుంబ సభ్యుల ఫొటోలతో కూడిన 2025 క్యాలెండర్‌ను పైలెట్ సర్వీసు స్టేషన్ పెట్రోలు బంకులో ఉదయం 10 నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకూ 850 మంది కి ఉచితం గా ప్రింట్ చేసి అందజేశారు.మహిళలు ప్రత్యేకంగా పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వెలిబుచ్చా రు.అనంతరం అనిల్‌కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారికి చేరువయ్యేందుకు ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నా రు. పైలెట్ సర్వీస్‌స్టేషన్ పెట్రోలు బంకు అధిపతి ఎం.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ఏటేటా నూతన సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగల సందర్భంగా వినియోగదారు లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తాము చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలకు విశేషమైన ఆదరణ లభిస్తోందన్నారు. ప్రతి సంవత్సరం ఏటేటా ఇండియన్ ఆయిల్ వినియోగదారుల దినోత్సవం, ఇండియన్ ఆయిల్ వినియోగదారుల ఎక్స్ట్రా రివార్డ్స్ దినోత్సవ వేడుకలు, ఇంధన పొదుపు వారోత్సవాలు, వరల్డ్ ఎర్త్ డే వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచుల పంపిణీ, మొక్కలు అందజేయటం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామన్నారు.ఎన్‌టిఆర్ జిల్లా సేల్స్ మేనేజర్ కె.వరప్రసాద్, పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోలు బంకు మేనేజర్ కె.వెంకటప్పయ్య మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూనే వారి సంక్షేమం కోసం సరికొత్త కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు.ఐ ఓ సి ఎల్ ద్వారా పలు రాయితీ కార్యక్రమాలు సైతం అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నందకిశోర్, వినియోగదారులు, పెట్రోలుబంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగిన పెరికీడు

## ప్రభుత్వ విప్ యార్లగడ్డ కు పూర్ణ కుంభం తో స్వాగతం

**హనుమాన్ జంక్షన్, జనవరి 15(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ సమీపం లోని పెరికీడు వంతెన వద్ద ఏలూరు కాలువ ప్రక్కన ప్రసిద్ది చెందిన అయ్యప్ప స్వామి దేవస్థానం లో మంగళవారం రాత్రి అయ్యప్ప మకర జ్యోతి దర్శన కార్యక్రమం అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత , అయ్యప్ప స్వామి దేవాలయ మేనేజింగ్ ట్రస్టీ నూలు నరసింహారావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. గత 25 సంవత్సరాలు గా ఈ మకర జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముందుగా గన్నవరం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ కు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. అర్చకులు శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 18 మంది భక్తులు 18 కలశాలను 18 మెట్లపై భక్తిశ్రద్ధలతో ఉంచారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, మెట్లపై ఉంచిన కార్పూరానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. భక్తులు చేసిన అయ్యప్ప నామ స్మరణతో పెరికీడు గ్రామం మారుమ్రోగింది. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులతో పాటు పెరికీడు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ మేనేజింగ్ ట్రస్టీ నూలు నరసింహారావు , ధనలక్ష్మీ దంపతులు యార్లగడ్డ వెంకట్రావ్ , దుట్టా రామచంద్రరావు , దాసరి వెంకట బాలవర్ధనరావు, చలమలశెట్టి రమేష్ బాబు లను ఘనంగా సన్మానించారు . కార్యక్రమంలో ఇంకా స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ , లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, గన్నవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోటగిరి వర ప్రసాద్ , జెడ్ పి టి సి మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్ , వేగిరెడ్డి పాపారావు, కొలసాని దుర్గారావు , బావిరెడ్డి మురళి , మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు , బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ , విశ్వకవి విద్యా సంస్థల చైర్మన్ కొమ్మినేని ముఖర్జీ , రైతు నాయకులు గరికిపాటి ఉమామహేశ్వరరావు, లాండ్ లార్డ్ నండూరి సత్య వేంకటేశ్వర శర్మ, హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ కొండేటి కనక దుర్గారావు , తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ప్రత్యేకంగా తయారు చేయించిన ప్రసాదాన్ని అందజేశారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వి వి ఎన్ , సత్యన్నారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ తమ సిబ్బందితో పర్యవేక్షించారు.



# డే అండ్ నైట్ సంక్రాంతి జూదాలు.

## బరులలో వాగ్వివాదాలు ,స్వల్ప ఘర్షణలు.




**అవనిగడ్డ: జనవరి 15(వార్తాప్రభ ప్రతినిధి)** సంక్రాంతి పండుగ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని పలుచోట్ల అట్టహాసంగా ఏర్పాటు చేసిన కోడిపందాల బరులు నిర్వాహకులకు భారీ లాభాలనార్జించిపెట్టాయి.అక్రమార్జనే ధ్యేయంగా నయానో భయానో కొందరిని దారిలోకి తెచ్చుకున్న నిర్వాహకులు రాత్రి పగలు తేడాలేకుండా నిర్భయంగా జూద క్రీడలు పెద్ద ఎత్తున కానిచ్చేశారు.సాంప్రదాయం ముసుగులో జూద క్రీడలకు తెరలేపిన అక్రమార్కుల నుండి ముడుపులందుకున్న కొందరు తిలాపాపం తలో పిడికెడు అన్నట్లు సిఫారసు చేసిమరీ కొంతమందికి లబ్ది చేకూర్చినట్లు ప్రచారం జరుగుతోంది.కోడి పందాలు కోసం బరులు ఏర్పాటు చేసి క్షణాల్లో తలరాతను మార్చేసే పేకాట,గుండాట ,కాయ్ రాజా కాయ్,చిత్తులాట,కలర్ స్టికర్స్ తదితర జూద క్రీడలు యధేచ్ఛగా కొనసాగిస్తూ జనం జేబులు నిలువు దోపిడి చేస్తున్నా నియంత్రణా కమిటీల పేరుతో పండుగకు ముందు హడావుడి చేసిన అధికారులు ఎవ్వరూ స్పందించకపోవడం గమనార్హం.అవనిగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా సంక్రాంతి జూదాలలో ఇప్పటి వరకు షుమారు రూ యాబై కోట్ల టర్నోవర్ జరిగినట్లు పలువురు అంచనా వేస్తున్నారు.

**వాగ్వివాదాలు.. ఘర్షణలు** జాతర్లను తలపించేలా నియోజకవర్గం లో కొనసాగుతున్న జూద క్రీడల వద్ద వివిధ రకాల కారణాలతో పలువురి మధ్య వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి.అవి పలు సందర్భాల్లో ముదిరి స్వల్ప ఘర్షణలకు తోపులాటలకు కారణమయ్యాయి. నిర్వహకులు తమ సౌభాగ్యం కోసం ఏర్పాటు చేసుకున్న బ్రౌన్సర్లు , ప్రైవేటు వ్యక్తుల ప్రవర్తనతో కొంత ఇబ్బందికర పరిస్థితి నెలకొనట్లు ప్రచారం జరుగుతోంది.



**నందట్లో నడేమియా అన్నట్లు...**బద్రత అంశాలు గాలికొదిలేసి అక్రమార్జనే ధ్యేయంగా నిర్వాహకులు సరైన రక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమవడంతో కొంతమంది తమ హస్తలాగవం చూపించినట్లు బాధితులు లబోదిబోమన్నట్లు సమాచారం.పలుచోట్ల పందెం కోళ్ళను,ఓడుకోళ్ళను గుర్తుతెలియని వ్యక్తులు మాయంచేసినట్లు తెలుస్తోంది.పొట్టకూటికోసం చిరు వ్యాపారాలు చేసుకునే వారివద్ద నుండి నిర్వాహకులు గోళ్ళూడగొట్టిమరీ పెద్దమొత్తంలో వసూళ్లు చేసినట్లు చిరు వ్యాపారులు వాపోతున్నారు.ఇంత తతంగం జరుగుతున్నా అంతా ప్రశాంతం అన్నట్లు అధికారులు వ్యవహరించడం పలువురి విమర్శలకు దారితీసింది.

# జయగిరి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా బాలరాజు యాదవ్



**మల్కాజిగిరి : జనవరి15(వార్తా ప్రభ)** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ జయగిరి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా బాలరాజు యాదవ్, బోర్డ్ మెంబర్స్ గా మెంబర్లు గా కొమురయ్య మేకల రాము, పంతులు రఘు కిరణ్ చార్యులు ను ఈవోలు రమాదేవి, మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం లో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్, రామచందర్, కన్నమళ్ళ నాగరాజు, ఫరీద్, గుండా నిరంజన్, సత్యనారాయణ, పరమేశ్, పాండు, సానాది శంకర్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, శంకర్, గ్యార ప్రవీణ్, లక్ష్మణ్, యాదగిరి, సుమలత యాదవ్, విజయలక్ష్మి, కనక లక్ష్మి, ఆశ, జన్నయ్య దశరథ్ ప్రభాకర్, ఎండి యూసి బాయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు,విద్యార్థి కి ప్రధాని మోడీ తో మాట్లాడే ఛాన్స్





**మైలవరం (పుల్లూరు):జనవరి15(వార్తా ప్రభ)** దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో మాట్లాడే అవకాశాన్ని స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు, అదే పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి దక్కించు కోవడం విశేషం.ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండల పరిధిలోని పుల్లూరు గ్రామ శివారు చిలుకూరి వారి గూడెం గ్రామంలోని శ్రీ అప్పిడి సుబ్బారెడ్డి జడ్పీ హెచ్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.రత్నకమల్ బాబు, పదో తరగతి విద్యార్థి యు.కృష్ణ మనోహర్ లకు ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడటం, ఆయనతో చర్చించే అరుదైన అవకాశం లభించింది.ఈ నెల అనగా జనవరి 16 నుంచి 19 వ తేదీ వరకు ముంబయి లో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై చర్చ జరగనుంది.దీనిలో భాగంగా పోటీ పరీక్షలలో ఒత్తిడిని జయించటం ఎలా? అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎం.రత్నకమల్ బాబు, పదో తరగతి విద్యార్థి యు.కృష్ణ మనోహర్ లు పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో తమ సందేశం ఇవ్వనున్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుధవారం తెలిపారు.ఉపాధ్యాయుడు, విద్యార్థికి ఈ అరుదైన అవకాశం లభించడం పట్ల పాఠశాల స్థలదాతలు అప్పిడి సత్యనారాయణ రెడ్డి, చిలుకూరి రామిరెడ్డి,గ్రామ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానితో మాట్లాడే అవకాశాన్ని దక్కించుకున్న ఉపాధ్యాయుడు,విద్యార్థి కి అభినందనలు తెలియజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188